జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శనివారం | 14-3-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 616 పేజీలు: 4 వెల : రూ.7



# నెహ్రూ పార్కు ఆవరణ.. ఆక్రమణ

* అనుమతుల్లేకుండా వెలసిన దుకాణాలు
* కేటీ రోడ్డును ఆక్రమించి రోడ్లపైనే వ్యాపారాలు
* కొందరు మున్సిపల్ అధికారుల అండదండలు
* షాపుల యజమానుల నుంచి అనధికారిక వసూళ్లు
* రోడ్డు కబ్జాతో నిత్యం ప్రమాదాలు
* మున్సిపల్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు
* పాలకవర్గం తీరుపై కూడా చర్చ
* ఓటు రాజకీయంతో కన్నెత్తి చూడని ఆయా పార్టీల నాయకులు

పలాస, మార్చి 13 (వార్త): పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూ పార్కు వద్ద అక్రమంగా పలుషాపులు వెలిశాయి. పార్కుకు ఆనించి రోడ్డుపై ఎటువంటి అనుమతులు లేకుండా షాపులు వెలసినా మున్సిపాల్ అధికారులకు మాత్రం కనిపించడం లేదు. అసలే పలాస కాశీబుగ్గలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ షాపులు కేటీ రోడ్డుపైకి రావడంతో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలు ఈ షాపులు పెట్టుకోవడానికి ఎవరు అనుమతులు ఇచ్చారని పలువురు విమర్శిస్తున్నారు. కొందరు మున్సిపల్ అధికారుల అండదండలతోనే ఈ ఆక్రమణలు జరిగాయని బహిరంగ విమర్శలు ఉన్నాయి. కేటీ రోడ్డును ఆక్రమించిన కొందరు ఈ షాపులను అద్దెలకు సైతం ఇచ్చుకుని కాసులు చేసుకుంటున్నారు. ఈ షాపుల యజమానులు మున్సిపాలిటీకి ఎటువంటి పనులు చెల్లించకుండా అనుమతి సర్టిఫికెట్లు తీసుకోకుండా యధేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. కేటీ రోడ్డు ఆక్రమణ వల్ల రహదారులు కుదించుకుపోయాయి. దీనివల్ల నిత్యం ఈ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క షాపు నుంచి కొంత మొత్తంలో అనధికార వసూళ్లకు మున్సిపల్ కింది స్థాయి సిబ్బంది కొందరు పాల్పడుతున్నారని యజమానులు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం సమయంలో పార్కుకి వందల సంఖ్యలో స్థానికులు ఆహ్లాదం కోసం వస్తుంటారు. వారు తమ వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నెహ్రూ పార్కు సమీపంలోని కేటీ రోడ్డులో అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులను తొలగించేలా చర్యలు చేపట్టాలని పార్కుకు వచ్చేవారు కోరుతున్నారు.





వంట గ్యాస్‌పై
# ఆందోళన వద్దు

* జిల్లాలో అందుబాటులో గ్యాస్ నిల్వలు
* బుక్ చేసుకున్న వెంటనే ఇంటికే సిలిండర్లు
* వదంతులు నమ్మొద్దు
* జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సూర్యప్రకాష్

శ్రీకాకుళం, మార్చి13(వార్త): పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వంటగ్యాస్ నిల్వలపై ప్రజలలో భయాందోళనలు కలుగుతున్నందున జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి సూర్య ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ అవసర గ్యాస్ సిలిండర్ల లభ్యతపై ఆయిల్ కంపెనీలు, ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. గృహ అవసర సిలిండర్లు జిల్లాలో గల 39 గ్యాస్ ఏజెన్సీల వద్ద లభ్యంగా ఉన్నాయని తెలిపారు. ఫోన్ ద్వారా గాని, ఆన్లైన్ ద్వారా గాని గ్యాస్ ఏజెన్సీల వద్ద, నేరుగా గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసుకున్న తర్వాత ఒకటి రెండు రోజుల్లో వాళ్ళ ఇళ్లకు గ్యాస్ సిలిండర్‌ను సరఫరా అవుతుందన్నారు. ఆయిల్ కంపెనీ నిబంధన మేరకు ఓటిపి, గ్యాస్ బుకింగ్ మధ్య కాలపరిమితి 25 రోజులు ఉన్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు. గ్యాస్ సిలిండర్ల సరఫరాపై జిల్లాలో గల గృహ అవసర వినియోగదారులు ఎటువంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. వాణిజ్యపరమైన గ్యాస్ సిలిండర్ల కొరకు భారత ప్రభుత్వం కమిటీని నియమించినందున కమిటీ నిర్ణయం మేరకు వాణిజ్యసముదాయాలకు, హోటళ్లకు వాణిజ్య గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయబడుతుందన్నారు. జిల్లాలో గల అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ సంస్థలకు గృహ అవసర గ్యాస్ సిలిండర్లు ఎటువంటి ఆటంకం లేకుండా సరఫరా చేయుటకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో ప్రజలు ఈ విషయాలను గమనించి ఎటువంటి వదంతులను నమ్మవద్దని ప్రకటనలో కోరారు.

# డ్రగ్స్ వద్దు బ్రో

* సినీ నటి రెజీనా కసాండ్రా
* శ్రీకాకుళంలో పోస్టర్ ఆవిష్కరణ

శ్రీకాకుళం క్రైం, మార్చి 13(వార్త): శ్రీకాకుళం పాలకొండ రోడ్డులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నటి రెజీనా కసాండ్రాతో కలిసి మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం శ్రీకాకుళం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా 'డ్రగ్స్ వద్దు బ్రో', 'నారీ శక్తి', 'శక్తి యాప్' పోస్టర్లను సినీ నటి రెజీనా కసాండ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి, పోలీసు సిబ్బంది, యువత పాల్గొన్నారు.




జిల్లాలో 279100 రైతు కుటుంబాలకు
# రూ.156.31 కోట్లు

* అన్నదాత సుఖీభవ 3వ విడతగా రూ.111.64 కోట్లు
* పీఎం కిసాన్ పథకం కింద రూ.44.67 కోట్లు
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* సేంద్రియ వ్యవసాయమే లాభసాటి
* ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

శ్రీకాకుళం/ఆమదాలవలస, మార్చి13(వార్త):జిల్లాలో 2,79,100 రైతు కుటుంబాలకు రూ.156.31 కోట్లు రైతులకు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు. ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ -పి.యం. కిసాన్ పథకం రైతులకు అందజేసిన కార్యక్రమంలో పియుసి అధ్యక్షులు, శాసన సభ్యులు కూన రవి కుమార్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా పాల్గొన్న కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఆయన బటన్ నొక్కి రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి పిఎం కిసాన్ నిధులు జమచేశారు. అనంతరం విజయవాడ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా పాల్గొన్న కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ నిధులను రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి బటన్ నొక్కి అన్నదాత సుఖీభవ నిధులు జమచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ వారం రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి రైతుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 350 కోట్లతో నారాయణపురం ఆయకట్టు ఆధునీకరణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు. వ్యవసాయంలో వచ్చే ఆదాయం కంటే చేపలు ఉత్పత్తులపై దృష్టి సారిస్తే మరింత లాభాలు అర్జించవచ్చన్నారు. పీయూసీ చైర్మన్, ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవి కుమార్ మాట్లాడుతూ రైతులకు సేంద్రియ వ్యవసాయమే లాభసాటిగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగించి పంటలు పండించాలన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలకు నీరు పుష్కలంగా అందించిన జిల్లా కలెక్టర్ కు నియోజక ప్రజల తరుపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓని గెడ్డ నుండి ఇప్పటికీ సాగునీరు అందుతుందన్నారు. హైలెవెల్ కెనాల్ నుండి సాగునీరు వస్తుందన్నారు. నారాయణపురం ఆధునీకరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిని నిధుల అడగడమైనదని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అందుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. వంశధార-నాగావళి అనుసంధానం చేస్తే మరింత భూమి సాగులోకి వస్తుందని వెల్లడించారు. తోటపల్లి రీ మోడరైజేషన్ కు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ ను కోరారు. ప్రకృతి సేద్యం పై రైతులు దృష్టి సారించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు పీరుకట్ల విశ్వప్రసాద్, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి, రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి సురేష్, రైతులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పాఠ్యాంశాలు

**మందస, మార్చి 13(వార్త):** 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పాఠ్యాంశాలను బోధించనున్నారు. ఈ మేరకు మందస మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఆదేశాల మేరకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సు ద్వారా 10వ తంగతికి సంబంధించిన పాఠ్యాంశాలలోని మెళకువలను బోదిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు బుగత సుందర్ సోలమన్ తెలిపారు. తరగతులను ఆయన ప్రారంభించారు. రానున్న ఏప్రిల్ 15వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, దీంతో నూతన విద్యా సంవత్సరంలో 10వ తరగతిలోకి ప్రవేశించబోయే విద్యార్థులకు ఆ పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే అవకాశం ఉంటుందని, ఇది శుభపరిణామమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.కరుణాకర్, ఎన్.అరుణ్ కుమార్, కె.వెంకటరమణ, ఎస్.నారాయణరావు, ఎస్.విజయ్, బి.జోష్నా, ఎం.ఇందిర పాల్గొన్నారు.



## బాక్సింగ్ పోటీలకు రేపు క్రీడాకారుల ఎంపిక




**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):** శ్రీకాకుళం జిల్లాస్థాయి బాక్సింగ్ జూనియర్ బాక్సింగ్ సెలక్షన్స్ ఆదివారం ఉదయం ఏడు గంటలకు స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియం నందు జరుగుతాయని జిల్లా బాక్సింగ్ సెక్రటరీ లక్ష్మణ్ దేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ విభాగంలో 1 జనవరి 2010 నుంచి 31 డిసెంబర్ 2011 మధ్య పుట్టిన బాక్సర్లు మాత్రమే పాల్గొనాలి. బాలికల విభాగంలో 01 జనవరి 2008 నుంచి31 డిసెంబర్ 2009 మధ్య పుట్టిన బాక్సర్లు మాత్రమే పాల్గొనవచ్చు. పాల్గొనే వారు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో పోటీలో హాజరుకావాలని పేర్కొన్నారు. గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా పది విద్యార్థులు చదువుకోవాలి



**మందస, మార్చి 12(వార్త):** పదో తరగతి విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ఎ. సీతమ్మ కోరారు. మందస మండలంలోని అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మరికొద్ది రోజుల్లోనే పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోవాలని సూచించారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు అందించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించి, తల్లిదండ్రులుకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి ప్రభుత్వం భరోసా



**కవిటి, మార్చి 13(వార్త):** పేదల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఇతో దికంగా సహాయం అందజేస్తుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. కంచిలి మండలానికి చెందిన పలువురు బాధితులకు మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులను ప్రభుత్వం ఎంతగానో చేయూతనిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదు కుటుంబాలకు 4, 56,599 రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. వీరిలో పెద్ద శ్రీరాంపురం కొత్త అంపురం జాడుపూడి కంచిలి మకరాంపురం బాధితులు ఉన్నారు.

## బూర్జపాడులో ఉపాధిహామీ పనులు



**ఇచ్ఛాపురం, మార్చి 13 (వార్త):** బూర్జపాడు పంచాయతీ శివకృష్ణ పురం గ్రామంలో గ్రామ నాయకులు, ప్రజలు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బి అశోక్ ఆదేశాలు తో మంజూరు చేసిన వి బి జి రామ్ జీ నిధులు 30 లక్షలు లు తో సిమెంట్ రోడ్ నిర్మాణం పనులు చేపట్టారు.దక్కత ఢిల్లీరావు ఎల్ పద్మనాభం, ఎపి రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ దక్కత కామేశ్వరరావురెడ్డి, దున్న లోకేష్, దున్న కూర్మారావు, శివాంగి గణపతి, దున్న మేగనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణాపురంలో మీ భూమి..మీ హక్కు

**ఇచ్ఛాపురం, మార్చి 13 (వార్త):** బాలకృష్ణ పురం గ్రామ పంచాయతీలో మీ భూమి మీ హక్కు అనే కార్యక్రమంలో సర్పంచ్ కుమారి సమక్షంలో నిర్వహించారు. లోహిదాసు డిటి సంతోష్ , సూపరిండెంట్ శ్రీహరి, వీఆర్వోలు డిల్లీరావు,పురుషోత్తం , అప్పలస్వామి , లక్ష్మణరావు , ప్రసాదు , విశ్వ ,సోమయ్య , బడకల బొడ్డయ్య బతకల గణపతి రైతులు పాల్గొన్నారు.



# మందసలో దాహం కేకలు

### -పంచాయతీ తీరుపై మహిళల నిరసన

### -'అక్రమం'గా పెద్దలు నీటి వినియోగం

**మందస, మార్చి 12(వార్త):** ఓ వైపు మంచినీరు లేక ప్రజలు అల్లాడుతుంటే.. మరో వైపు పెద్దలు అక్రమంగా మంచినీరు వినియోగించుకుంటున్నారు. గత మూడు మాసాలుగా తాగునీరు అందకపోవడంతో మహిళలు రోడ్డెక్కారు.. మంచినీరు ఇవ్వాలని పంచాయతీ అధికారులు, సిబ్బంది నిలదీశారు. వివరాలిలా ఉన్నాయి. మందస మేజరు పంచాయతీగా అధికారికంగా గుర్తింపు ఉంది. పంచాయతీ పెద్దదే కానీ, సమస్యలు కూడా పెద్దవిగానే





ఉన్నాయి. ప్రధాన వీధుల్లో ఒకటిగా గుర్తింపు ఉన్న కరణంవీధితో పాటు పరిసర ప్రాంతాలు మంచినీరు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు నెలలుగా ఇదే పరిస్థితి. అధికారులు, సిబ్బంది, పాలకులను ఆశ్రయించారు. కానీ, ఫలితం దక్కలేదు. దీంతో వారంతా శుక్రవారం రోడ్డెక్కారు. నేరుగా పంచాయతీ కార్యాలయానికి వెళ్లారు. పంచాయతీ ఈఓ రాలేదని చెప్పడంతో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణమూర్తికి అందజేశారు. పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న మంచినీరు సరఫరా వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న కమలాకరరావు అనే వ్యక్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళలు ఆరోపించారు. తాము పడుతున్న కష్టాలను కనీసం పట్టించుకోకుండా.. నాకు సంబంధంలేదని చెప్పడం అన్యాయన్నారు. ఇదిలా ఉండగా, పలు వీధులకు వెళ్లే కుళాయిలకు ఈ ప్రాంతంలోని కొంతమంది పెద్దలు విద్యుత్ మోటార్లు అమర్చి, అక్రమంగా నీటిని వినియోగిస్తున్నారని ఆరోపణలున్నాయి. ప్రజలకు మంచినీరు అందిస్తున్న కుళాయిలకు మోటార్లతో పైపులను అమర్చడంతో తాగునీరు సక్రమంగా కుళాయిల నుంచి రావడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దలకు ఇళ్లకు ప్రెజర్ కూడిన నీరు వెళ్తుండడంతో వీధి కుళాయిల్లో నీరు తక్కువగా రావడం.. కొన్నిసార్లు అసలు రాకపోవడం జరుగుతోందన్నారు. మూడు నెలలుగా పడుతున్న ఇబ్బందులను అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతోనే పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశామని వారు తెలిపారు. కార్యక్రమంలో సింధిరి జగన్, లావేటి అరుణ, కె.నందిని, నీలాపు గంగాధర్, గణేశ్, పద్మ, దమయంతి, యోగేశ్వరి, సావిత్రి, సింహాచలం, జమున, దమయంతి, మాధవి, భువని, గౌడ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్తలతో మూత్రపిండాలకు రక్షణ

### -క్రమం తప్పకుండా పరీక్షలు అవసరం

### -నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జె.ఎన్.నరసింహులు




**మందస, మార్చి 12(వార్త):** ముందు జాగ్రత్తలతో మూత్రపిండాలను కాపాడుకోగలమని నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జె.ఎన్.నరసింహులు అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవంలో భాగంగా మందస మండలంలోని హరిపురంలో గల శాతవాహన జూనియర్, డిగ్రీ కళాశాలలో భాగంగా కళాశాల విద్యార్థులకు కిడ్నీ వ్యాధులపై అపోలో దయాలసిస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జె.ఎన్.నరసింహులు మాట్లాడారు. ముందు జాగ్రత్తలతోని మూత్రపిండాలను కాపాడుకోవచ్చని, క్రమం తప్పకుండా ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ప్రతీ 6నెలలకి కిడ్నీ వైద్య పరీక్షలు చేసుకోవాలని, మంచి ఆహారపు అలవాట్లను పాటించాలని సూచించారు. అపోలో దయాలసిస్ మేనేజర్ అనిల్ స్వరూప్ మాట్లాడుతూ ప్రతీ రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, బీపీ, డయాబెటిస్ లను సమ మోతాదులో ఉంచుకోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆహారపు సూచనలను తెలిపారు. సీనియర్ దయాలసిస్ టెక్నీషియన్ జి.అవినాష్ మాట్లాడుతూ హరిపురం హాస్పిటల్లో 12 ప్రత్యేకమైన అత్యాధునిక దయాలసిస్ పరికరాలు ఉన్నాయని, వాటిపై దయాలసిస్ చేసే ప్రక్రియపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.దుదిష్టి నాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మజ్జి భాస్కరరావు, అధ్యాపక బృందం అపోలో దయాలసిస్ సిబ్బంది రేఖ, హిమకల్యాణి, దివ్య, సంధ్య, ప్రియ, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కింజరాపు కృషితోనే మందసకు హాల్ట్

### -200 గ్రామాల ప్రజలకు మేలు

### -కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### -కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు



**మందస, మార్చి 12(వార్త):** కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు కృషితోనే మందస రైల్వే స్టేషన్ లో బరంపురం-విశాఖపట్నం రైలుకు హాల్ట్ లభించిందని పలువురు వక్తలు అన్నారు. హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బావన దుర్యోధన, దాసరి తాతారావు తదితర ముఖ్య నాయకులు మాట్లాడుతూ మందస రోడ్ రైల్వే స్టేషన్ లో బరంపురం-విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ హాల్ట్ నిలుపుదలకు అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, శాసన సభ్యురాలు గౌతు శిరీష ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మందస రైల్వే స్టేషన్ సుమారు 3 మండలాలకు సంబంధించి 200 గ్రామాలకు ప్రధాన కూడలిలాంటి ప్రదేశమన్నారు. చాలా సంవత్సరాల నుంచి సుదీర్ఘ కాలంగా ట్రైన్ హోల్డింగ్ కు చాలాసార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్రమంత్రి రైల్వే కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి, బరంపురం, విశాఖపట్నం ఎక్స్ప్రెస్ రైళ్లు నిలుపుదలకు, అవకాశం కలిగిందన్నారు. ఈ ట్రైన్ మందసలో ఆగడంతో ఇక్కడ రవాణా రంగం బాగా అభివృద్ధి చెందుతుందని, అలాగే సుదూర దూర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. అదేవిధంగా మరి కొన్ని ప్రత్యేక ట్రైన్స్ ఆగవలస ఉందని.. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టి పెట్టాలని కోరారు. ఉద్దాన ప్రజలకు మూల సమస్య కిడ్నీ వ్యాధి సమస్య, ఆ కిడ్నీ సమస్యకు ముందుగా పునాది వేసింది చంద్రబాబు నాయుడు అని, దాన్ని పూర్తి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేవలం బిల్డింగ్ మాత్రమే కట్టగలగారని కానీ అందులో ఉన్న ఇంస్ట్రక్షన్, పరికరాలు, మౌలిక సదుపాయాలు మా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే జరిగాయన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ సభలో మాజీ మంత్రి అన్నీ మేమే చేశామని చెప్పుకోవడం సరి కాదన్నారు. కనీసం ఆయన వృత్తిరీత్యా వైద్యుడు అయినప్పటికీ కనీసం వైద్య పరికరాలు కూడా లేని దుస్థితిలో ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారుగా 12కోట్ల రూపాయల నిధులుతో, అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి చదువుకుంటున్న రోజుల్లోనే పలాస నియోజకవర్గం అభివృద్ధి బాటలో పడిందని, ఆయన ఈ విషయాలన్నీ తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదన్నారు. ఎంతో కాలంగా వేసి చూస్తున్న కిడ్నీ మార్పిడి అనేది ప్రభుత్వ ఆసుపత్రులలో జగడం ఇదే తొలిసారి అని, ఎక్కడో ప్రైవేటు ఆసుపత్రిలో సామాన్యుల సైతం చేయించుకోలేని పరిస్థితి తెలిపారు. వీటికి శాసన సభ్యురాలు గౌతు శిరీష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దాసరి తాతారావు, తమరియా భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రయ్య, ముంజేటి చంద్రశేఖర్, చౌదరి మురళికృష్ణ, బేసి ఈశ్వరరావు, కొనారి తులసీరావు, ఔగాన ఈశ్వరరావు, కొట్ర ఆనందరావు, గుంట నారాయణరావు, అప్పారావు, సవర ప్రశాంత్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## జేసీబీలు, టిప్పర్ యూనియన్ల నూతన కార్యవర్గం




**పలాస, మార్చి 13 (వార్త):** శ్రీశ్రీశ్రీ దుర్గా మాత, అయ్యప్ప జేసీబీ, టిప్పర్ పలాసలా యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. పలాస నియోజకవర్గం నూతన కార్యవర్గం అధ్యక్షునిగా కిక్కిర బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా డొక్కరి సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కిక్కిర ఢిల్లీ రావు, ఢిల్లీరావు, ఉప ప్రధాన కార్యదర్శిగా అంగుర సునీల్, కోశాధికారిగా సీపాన ఈశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా బీరు గట్ల ప్రసాద్, బర్ల పాపారావు, యండమూరి బోగేష్, కొండే యుగంధర్, బుడత జగదీష్, చాప కృష్ణారావు (బుజ్జి) రంధి రాజారావు, రంధి శ్రీను, తిరుగరిన గ ణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఘనప నిరంజన్ మొదటి యూనియన్ అధ్యక్షుడిగా వ్యవహరించగా ప్రధాన కార్యదర్శిగా కిక్కర ఢిల్లీరావు మరో మారు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను యూనియన్ సభ్యులు అభినందించారు.

## వినాయక విగ్రహం బహుకరణ



**సోంపేట, మార్చి 13 (వార్త):** కంచిలి మండలం ముండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1997 నుండి 2002 వరకు హిందీ ఉపాధ్యాయునిగా సేవలందించిన త్రిలోచన మాస్టారు బహుకరించిన వినాయకుని విగ్రహాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర పాడి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఒడియ డి ఐ దుర్గాప్రసాద్ చౌదరి, అపోటా సెక్రటరీ బృందావన్దోలాయి , గ్రామ సర్పంచ్ రామచంద్ర ప్రధాన్, ఎస్ ఎమ్ సి చైర్మన్ నరసింహ మహాపాత్రో, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా త్రిలోచన మాస్టారు గారిని ఘనంగా సన్మానించి, ఆయన పాఠశాల అభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం విగ్రహ దాత త్రిలోచన మాస్టారు గారు రానున్న 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రమశిక్షణతో చదువుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం మరియు గురువుల సూచనలు పాటించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కష్టపడి చదివితే విద్యార్థులు తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవచ్చని ఆయన ప్రోత్సహించారు. అలాగే పాఠశాల పేరు ప్రతిష్ఠలు పెంచే విధంగా ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రుచి, శుభ్రమైన పదార్థాలు వినియోగదారులకు అందించాలి

### -అన్నా క్యాంటీన్ తనిఖీ చేసిన కమిషనర్



**పలాస, మార్చి 13 (వార్త):** రుచి, శుభ్రమైన పదార్థాలు వినియోగదారులకు అందించాలని పలాస మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు తెలిపారు. పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ మున్సిపల్ కమిషనర్ శుక్రవారం తనిఖీ చేశారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని వివిధ వార్డులలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ 11 వ వార్డు పూజారి వీధిలో శానిటేషన్ పనులను పరిశీలిస్తూ శానిటేషన్ పర్యవేక్షణలో ఏమైనా లోపాలు ఉన్నా సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్లో గల అన్న క్యాంటీన్ డైలీ ఇన్స్పెక్షన్స్ లలో భాగంగా బ్రేక్ఫాస్ట్ టైం లో అన్నా క్యాంటీన్ తనిఖీ చేశారు. తరువాత నిర్వహణ రికార్డులను పరిశీలిస్తూ ,ఇన్స్పెక్ట్ చేయటం జరిగింది. నిర్వహణ సంతృప్తికరముగా ఉన్నదని రుచి కూడా బాగా ఉన్నదని కమిషనర్ తెలియజేశారు.

## వైసీపీ నేతల పరామర్శ

**సోంపేట, మార్చి 13 (వార్త):** గొల్లవూరు పంచాయతీ మూల పొలం గ్రామానికి చెందిన దున్న సరస్వతి అనే వృద్ధురాలు ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబాన్ని వైసీపీ నేతలు శుక్రవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ బారువ సర్పంచ్ ఎర్ర రజిని గొల్లవూరు సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు శిలగాన భాస్కరరావు గుర్రాల శ్రీను తదితరులు హాజరై మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# నేడు రైతులకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల పంపిణీ



**నరసన్నపేట, మార్చి 13(వార్త):** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద రైతు లకు నిధులను ఎమ్మెల్యే.. శనివారం పంపిణీ చేయను న్నట్లు వ్యవసాయ శాఖాధికారిణి సూర్యకుమారి తెలిపారు. శుక్ర వారం నరసన్నపేటలో ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 8,430 మంది రైతులు ఈ పథకాలకు అర్హులుగా ఉన్నారని పేర్కొన్నారు. వీరికి కలిపి సుమారు రూ.4 కోట్లు 66 లక్షల 50 వేల నిధులు మంజూరయ్యాయని వివరించారు. రైతులకు నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమానికి హాజరై పథకాల ప్రయోజనాలను పొందాలని కోరారు.

# శుద్ధమైన నీటికి..స్వచ్ఛమైన సంకల్పం

**-కల ప్రజలది సాకారం మంత్రి కింజరాపు అచ్చెన్నది**
**-ఎన్నికల హామీకి తుది రూపు**
**-రూ.1202 కోట్ల నిధుల విడుదల**
**-తీరనున్న టెక్కలి, నరట దాహార్తి**
**-జల్ జీవన్ మిషన్‌తో తాగునీటి కష్టాలకు చెక్**
**-ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు**

**కోటబొమ్మాళి, మార్చి 13 (వార్త):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పంలో భాగంగా టెక్కలి, నర్సన్నపేట నియోజకవర్గాల ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం నిజంగానే ఈ ప్రాంత వాసులకు శుభవార్త. 1202 కోట్ల రూపాయలతో రెండు నియోజకవర్గాలకూ శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో ఎన్నికల నాడు ఇచ్చిన హామీల అమలుకు కట్టు బడి సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. మొత్తం 497 గ్రామాలకు సంబంధించి గొట్టా బ్యారేజ్ నుంచి తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. టెక్కలి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రోజుకు 42 మిలియన్ లీటర్లు అందించడమే లక్ష్యంగా సంబంధిత జల్ జీవన్ మిషన్ అన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంలో భాగంగా పనిచేయనుంది. ఈ పథకంలో భాగంగా 12 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా సమస్య పరిష్కారం కానుంది. దీంతో నియోజకవర్గ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన సంబంధిత జల్ జీవన్ మిషన్ పనులు..ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు సుదీర్ఘ కాలంగా చేసిన కృషి ఫలితంగా ఊపందుకోనున్నాయి. ఈ..నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించడం ముఖ్యంగా వేసవి వేళలలో ప్రజల దాహార్తి తీర్చడమే ప్రథమావధిగా తాను పనిచేస్తున్నానని మంత్రి అచ్చెన్న చెబుతున్నారు. ఈ విషయమై ఇంజినీరింగు అధికారులతో మరియు క్షేత్ర స్థాయి సిబ్బందితో నిరంతరం చర్చించారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ప్రాజెక్టు కొలిక్కి తెచ్చేందుకు క్షేత్ర స్థాయిలో అవరోధాల తొలగింపునకు మంత్రి అచ్చెన్న కృషి సాగించారు. మంత్రి తీసుకున్న చొరవ కారణంగానే



కేంద్రం న నుంచి నిధులు రావడం అందుకు రాష్ట్ర క్యాబినెట్‌లో ఆమోదం రావడం చకచకా జరిగిపోవడంతో ఇప్పుడిక పనులు ప్రారంభం కావడమే తరువాయి. అందుకు తగ్గ ప్రణాళికలు సైతం మంత్రి అచ్చెన్న సిద్ధం చేశారు. సత్వరం పనులు ప్రారంభించి తక్కువ సమయంలో పనులు పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని మంత్రి అచ్చెన్న ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవి రాకమునుపే జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించి, సత్వరమే వాటిని పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నది మంత్రి అచ్చెన్న యోచన. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి గ్రామాలకు ఎటువంటి తాగునీటి సమస్యా లేకుండా జల్ జీవన్ మిషన్ (కేంద్ర ప్రాయోజిత పథకం) ద్వారా నిధులు తీసుకుని వచ్చి ఎక్కడా ఎటువంటి జాప్యం తలెత్తకుండా పనులు చేయించాలని మంత్రి అచ్చెన్న భావిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా శుద్ధ జలాలు అందించే ప్రక్రియలో భాగంగా.. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఎన్నికల వేళ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామానికీ శుద్ధ జలం అందించాలన్న సంకల్పంతో .. మొత్తం 1202 కోట్ల రూపాయల నిధులతో అటు నర్సన్నపేటకూ, ఇటు టెక్కలికీ నిధులు అందిస్తూ ఏక కాలంలో రెండు నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి అచ్చెన్న తీసుకున్న చొరవ సత్ఫలితాలు ఇచ్చింది. దీంతో కేవలం మాటలు చెప్పి కాలక్షేపం చేయడం అన్నది తన పని కాదని, సంకల్పంతో పనిచేసి ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని మంత్రి అచ్చెన్న మరోసారి నిరూపించారని నియోజకవర్గం ప్రజలూ, స్థానిక కూటమి నాయకులూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఆడపిల్లలను చదివిద్దాం.. రక్షిద్దాం



**పోలాకి, మార్చి 13(వార్త):** పోలాకి మండలం గంగివలస కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం "ఆడపిల్లలను చదివిద్దాం -- ఆడపిల్లలను రక్షిద్దాం" అనే అంశంపై వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల విద్య మరియు భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బాలికలు విద్యను అభ్యసించి సమాజంలో ముందుకు రావాలని, వారి హక్కులు మరియు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ సూరపు నారాయణదాసు, పప్పల ధర్మారావు, తెంబూరు గౌరినాయుడు, లుకలాపు చిన్నబాబు, రావాడ గణపతిరావు, భైరి అచ్చెన్నాయుడు, ఏఎస్ఐ రేణుక రాణి, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో మహిళలు, బాలికలకు రక్షణ




**జలుమూరు, మార్చి 13(వార్త):** స్మార్ట్ మొబైల్‌లో శక్తి యాప్ ఉంటే పోలీసుల రక్షణ ఉన్నట్లేనని టెక్కలి శక్తి టీంకు చెందిన హెడ్ కానిస్టేబుళ్లు గిరిధర్, గణేష్ తెలిపారు. శుక్రవారం జలుమూరు మండలం చల్లవానిపేటలోని ఎంఎస్ఎన్ ఉన్నత పాఠశాలలో శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామాలపేటలో అగ్నిప్రమాదం

**- జీడి, నీలగిరి తోటల దగ్ధం - రూ.50 వేల నష్టం**



**జలుమూరు, మార్చి 13(వార్త):** జలుమూరు మండలం నామాలపేట గ్రామంలో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో జీడీ, నీలగిరి తోటలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న కోటబొమ్మాళి ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన రైతులు ఎన్. భాస్కరరావు, ఎన్. లక్ష్మీనారాయణ, సీహెచ్. రత్నాలు, రమేలకు చెందిన సుమారు నాలుగు ఎకరాల తోటలు కాలిపోయినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 వేల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని ఫైర్ సిబ్బంది అంచనా వేశారు. ఘటనకు గల కారణాలపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



**పోలాకి, మార్చి 13(వార్త):** ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. శుక్రవారం పోలాకి మండలం మబగాంలోని తన స్వగృహంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సాగునీటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ సాగునీటి సమస్యలపై ఇప్పటికే అధికారులతో చర్చించి చర్యలు ప్రారంభించామని తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**పలాస, మార్చి 13 (వార్త):** పలాస నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించే ఉద్దేశంతో స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్వయంగా హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలు, ఇళ్ల స్థలాలు, మురుగు కాలువలు, రహదారుల నిర్మాణం, పెన్షన్లు, ఇండ్ల నిర్మాణం, తెల్ల రేషన్ కార్డుల మంజూరు వంటి పలు కీలక అంశాలపై ప్రజలు తమ వినతులను సమర్పించారు. మొత్తంగా 27 అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే వాటిలో కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. సంబంధిత అధికారులతో నేరుగా చరవాణిలో (ఫోన్‌లో) మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన సమస్యలను కూడా క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గౌతు శిరీష హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**పలాస, మార్చి 13 (వార్త):** పలాస నియోజకవర్గంలోని ఆపదలో ఉన్న ప్రజలకు



వరంగా నిలుస్తూ, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్ ) అనేది అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థికంగా నలిగిపోయిన కుటుంబాలకు ఒక వరం లాంటిదని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం పలాస టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 4,24,200 విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఆమె స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం నా ప్రథమ కర్తవ్యమని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రతి ఒక్క అర్హుడికి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నాను. ఇది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, మానవతా దృక్పథంతో మనం అందించే భరోసా," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వీరిలో మద్దిలి తిరుపతిరావు రూ. 2,56,000, డొక్కరి మోహిని రూ. 42,000, తమ్మినాన వైకుంఠరావు రూ. 45,000, గార వరలక్ష్మి రూ. 20,000, సాహుకారి కృష్ణకుమారి రూ. 31,200, కారి హాసిని రూ.30,000ల చొప్పున చెక్కులను ఎమ్మెల్యే శిరీష అందజేశారు. ప్రభుత్వం నుంచి సకాలంలో అందిన ఈ సహాయానికి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శిరీషకు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డులు, పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో సోలార్ గీజర్ ఏర్పాటు

**జలుమూరు, మార్చి 13(వార్త):** జలుమూరు మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లిలో సోలార్ గీజర్ ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ యశోద శుక్రవారం తెలిపారు. విద్యార్థులకు చర్మవ్యాధులు రాకుండా ఉండేందుకు వేడినీరు అందించాలనే ఉద్దేశంతో సర్వ శిక్షా అభియాన్ అధికారులు సోలార్ గీజర్‌ను అందించారని ఆమె వివరించారు. కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా పాఠశాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.




## మందసలో సామాజిక తనిఖీ-ప్రజావేదిక



**మందస, మార్చి 13(వార్త):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ-ప్రజావేదిక కార్యక్రమం మందస మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమానికి ఏపీడీలు రాధ, శ్రీనివాసరెడ్డిలు హాజరయ్యారు. 2024 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 నుండి మార్చి 31 వరకు రూ.49 కోట్ల 71లక్షల నిధులతో జరిగిన 2,865 పనులపై సామాజిక ఇటీవల అధికార బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఆడిట్ కు సంబంధించిన తుది నివేదికను సమర్పించారు. వేతనాలకు రూ.31కోట్ల 44లక్షలు, మెటీరియల్ కు రూ.18 కోట్ల 26లక్షలు వ్యయం సోషల్ ఆడిట్ బృందాలు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో పలు పంచాయతీలలో హాజరు దిద్దుబాటు చేసి, పేమెంట్లు చేసినట్లు సామాజిక తనిఖీ ఆడిట్ బృందాలు గుర్తించాయి. అదే విధంగా హార్టికల్చర్ కు సంబంధించి పని ప్రదేశాల్లో పలుచోట్ల నిర్దేశించిన మొక్కలు లేనట్లు, నిధులు నిరుపయోగం అయినట్లు గుర్తించారు. పని వద్ద ప్రథమ చికిత్స బాక్సులు, నీడ సౌకర్యాలు లేనట్లు వేతన దారులు తెలిపినట్లు తెలియజేశారు. సామాజిక తనిఖీ-ప్రజా వేదిక కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్ శ్రావణ్, మందస ఎంపీడీవో వై.వెంకటరమణ, ఎస్ఆర్పీలు, డిఆర్పీలు, ఏపీవో బీవీ హరికృష్ణ, ఈసీ సీహెచ్ సురేష్ వర్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు వెన్నుదన్నుగా ప్రభుత్వం : ఆర్డీవో



**సంతబొమ్మాళి, మార్చి 13 (వార్త):** ఆరుగాలం శ్రమించే రైతులకు పెట్టుబడి సాయం అందించి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని రెవెన్యూ డివిజనల్ అధికారి యం. కృష్ణమూర్తి అన్నారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయ ఆవరణ వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీ భవ పిఎం కిసాన్ మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి పై దృష్టి సారించి తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం వచ్చేదిగా ఆలోచన చేయాలని కోరారు. పంటల సాగులో వ్యవసాయ అధికారులు సలహాలు పాటించి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే మరింత మేలు చేకూరుతుందని సూచించారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి తోడ్పాటు నిస్తుందని, యూరియా వాడకం తగ్గించే ఆలోచన చేస్తుందని తద్వారా భూసారం తో పాటు పంట సాగు లాభదాయకం అవుతుందని అన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కొద్దిపాటి సమస్యలను అధిగమించి రైతులకు మరింత లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ నుంచి 1 టి ఎం సి క్యాచ్మెంట్ ద్వారా నందిగామ మండలం రైతులకు పదివేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కృషి చేస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికతో మంత్రి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని 41961 మంది రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీ భవ పీ ఎం కిసాన్ కింద రూ.24.27 కోట్ల నమూనా చెక్కు ను ఆర్డీఓ పంపిణీ చేశారు. అనంతరం టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాలకు జలజీవన్ మిషన్ కింద తాగునీరు అందించేందుకు రూ.1202 కోట్ల నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి కృతజ్ఞతను, అభినందనలు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శంగా నిలిచిన రైతు తంగి రమణమూర్తిని దుస్సాలువతో సన్మానించారు.అన్నదాత సుఖీ భవ పి ఎం కిసాన్ కార్యక్రమం కింద నందిగాం మండలంలోని 10427 మంది రైతులకు రూ.603 లక్షలు, టెక్కలి 8213 మంది రైతులకు రూ.483 లక్షలు, కోటబొమ్మాళి 11738 మంది రైతులకు రూ.679 మంది రైతులకు రూ.679 లక్షలు, సంతబొమ్మాళి 11583 మంది రైతులకు రూ.661 లక్షలు, వెరసి నియోజక వర్గంలోని మొత్తం 41961మంది రైతులకు రూ.2428 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పీ ఏ సి ఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ, నందిగాం పి ఏ సి ఎస్ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జగన్నాథ్, ఉద్యాన వన శాఖ సహాయ సంచాలకులు చంద్ర శేఖర్, ఎమ్ పిడి ఓ జయంత్ ప్రసాద్, తహసీల్దార్ హేమసుందర్, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, అప్పారావు, శ్రీకాంత్ వర్మ, గోవిందరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

**- నరసన్నపేటలో కార్యక్రమాన్ని ప్రారంభించిన బగ్గు అర్చన**

**నరసన్నపేట, మార్చి 13(వార్త):** బాలికల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ (హూఎ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన శుక్రవారం ప్రారంభించారు. నరసన్నపేట మండలం మాకివలస, పోలాకి మండలం పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బగ్గు అర్చన మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకమని తెలిపారు. 14 నుంచి 16 సంవత్సరాల మధ్య వయసు గల ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్నాయని వివరించారు. చిన్న వయసులోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఆడపిల్లల ఆరోగ్యం కుటుంబానికి, సమాజానికి ఎంతో ముఖ్యమని తెలిపారు. అర్హత గల ప్రతి బాలికకు ఈ ఉచిత వ్యాక్సినేషన్ అందేలా తల్లిదండ్రులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, నరసన్నపేట--పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ సూరపు నారాయణదాసు, యూనిట్ ఇన్‌చార్జులు యాళ్ల వేణుగోపాలరావు, తెంబూరు గౌరినాయుడు, రాష్ట్ర మాజీ కార్యదర్శి కిల్లి వేణుగోపాలస్వామి, లుకలాపు చిన్నబాబు, భైరి అచ్చెన్నాయుడు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు రావాడ గణపతిరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య అధికారులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# విశాఖ పోస్టల్ విభాగం ఆధ్వర్యంలో 20న తపాలా ఆదాలత్

**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** విశాఖపట్నం తపాలా విభాగం పరిధిలోని వినియోగదారుల సమస్యల పరిష్కారార్థం 121వ తపాలా ఆదాలత్ను ఈ నెల 20న (శుక్రవారం) ఉదయం 11.00 గంటలకు విశాఖపట్నం, ఎం.వి.పి కాలనీ హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తపాలా శాఖ సహాయ సంచాలకులు కె. వి. డి. సాగర్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదాలత్లో తపాలా సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, మనీ ఆర్డర్లు, పార్సిల్స్, సేవింగ్స్ బ్యాంక్, ఆర్.డి, పి.ఎల్.ఐ తదితర సేవలపై వినియోగదారులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా సమర్పించవచునని, ఫిర్యాదులను తేదీ.16-03-2026 లోపు అసిస్టెంట్ డైరెక్టర్, కార్యాలయం పోస్టుమాస్టర్ జనరల్, విశాఖపట్నం ప్రాంతం, విశాఖపట్నం-530017 అను చిరునామాకు పంపవలసిందిగా సూచించారు. సమస్యలపై త్వరితగతిన పరిష్కారం కోసం వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## జామియా మసీదు ఇఫ్తార్ విందులో ఎస్ఈ కృష్ణమూర్తి



**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** ఏ.పీ.ఈ.పీ.డీ.సీ.ఎల్ ఎస్.ఈ ఎన్. కృష్ణమూర్తి శుక్రవారం జామియా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. జామియా మసీదు అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, కమిటీ సభ్యులు ఇస్లామిక్ సాంప్రదాయలతో కృష్ణమూర్తిని ఆహ్వానించారు. అనంతరం ఎస్.ఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ జామియా మసీదును సందర్శించడమే కాకుండా ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందాన్ని ఒక దైవ అనుభూతిని కలిగించిందన్నారు. జామియా మసీదులో జరుగుతున్న అభివృద్ధి పనులకు గాను ఎస్ఈ కృష్ణమూర్తి తన వంతు విరాళంగా 5,000రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ఇమామ్ మహమ్మద్ జియా ఉర్ రెహమాన్ (ముఫ్తీ), ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ వహాబ్, తరావీహ్ ఇమామ్ మెహతాబ్ రాజా, మౌజన్ మహమ్మద్, జామియా మసీద్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎండి యాసిన్, కోశాధికారి మీర్ అసదుల్లా, జాయింట్ సెక్రటరీ షేక్ సలీం, అబ్దుల్ గఫార్ ఖాన్, సభ్యులు షేక్ శాన్ బాషా, అలీ భాయ్, ఎండి ఇబ్రహీం, ఎండి రఫీ, అబ్దుల్ రషీద్, ఎండి అన్వర్ బాషా, హాజీ మీర్ షాదికుల్లా, హాజీ హర్షద్, హాజీ అమీరుల్లా బేగ్, హాజీ షబ్బీర్, హాజీ ఖాన్, హాజీ యాసిన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## బూర్జపాడులో ఉపాధిహామీ పనులు ప్రారంభం



**ఇచ్ఛాపురం మార్చి 13 (వార్త):** మండలం బూర్జపాడు పంచాయతీ శివకృష్ణపురం గ్రామంలో గ్రామ నాయకులు, ప్రజలు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బి అశోక్ ఆదేశాలు తో మంజూరు చేసిన వి బి జి రామ్ జీ నిధులు 30 లక్షలు లు తో సిమెంట్ రోడ్ నిర్మాణం పనులు చేపట్టారు. దక్కత ఢిల్లీరావు ఎల్ పద్మనాభం, ఎపి రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ దక్కత కామేశ్వరరావురెడ్డి, దున్న లోకేష్, దున్న కూర్మారావు, శివాంగి గణపతి, దున్న మేగనాథ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కవిటి మార్చి 13(వార్త):** పేదల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఇతో దికంగా సహాయం అందజేస్తుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. కంచిలి మండలానికి చెందిన పలువురు బాధితులకు మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం అందజేశారు. ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులను ప్రభుత్వం ఎంతగానో చేయూతనిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదు కుటుంబాలకు 4, 56,599 రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. వీరిలో పెద్ద శ్రీరాంపురం కొత్త అంపురం జాడుపూడి కంచిలి మకరాంపురం బాధితులు ఉన్నారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

**నరసన్నపేట, మార్చి 13 (వార్త):** నరసన్నపేట నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న "అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్" పథకం కింద రైతులకు నిధుల విడుదల కార్యక్రమాన్ని నరసన్నపేట మార్కెట్ కమిటీ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన గారు ముఖ్య అతిథిగా హాజరై రైతుల ఖాతాల్లో నిధుల విడుదలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ అవుతుందని, ఇది రైతుల వ్యవసాయ ఖర్చులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని, రైతు బలపడితేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రతి అర్హత కలిగిన రైతు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నరసన్నపేట నియోజకవర్గంలోని రైతుల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, నీటి సంఘాల అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పలాస కేంద్రీయ విద్యాలయంలో తరగతులు షురూ!

*** అధికారిక ఉత్తర్వులు విడుదల చేసిన కేంద్ర విద్యా శాఖ * ఫలించిన రామ్మోహన్ నాయుడు కృషి * నెమలికొండ ప్రాంతంలో కేంద్రమంత్రి పర్యటన * రైల్వే అధికారుల నుండి భవనాల అప్పగింత కోసం సమన్వయం చేసిన కేంద్ర మంత్రి * 2026-27 విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతుండటంతో హర్షం**



**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** శ్రీకాకుళం జిల్లా, పలాసలో కేంద్రీయ విద్యాలయ తరగతులు 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించి కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రీయ విద్యాలయ సంగతాన్ నుండి శుక్రవారం అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆ ఉత్తర్వుల ప్రకారం కేంద్రీయ విద్యాలయ పాఠశాలను పలాసలో ఏర్పాటుకు గత సంవత్సరం అక్టోబర్ మూడవ తేదీన అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. తరువాత పాఠశాల ఏర్పాటుకు అవసరమైన భూములు, ఇతర భవనాలు, వసతుల కోసం పలు కమిటీలు క్షేత్ర స్థాయి పరిశీలనలు చేసినట్టు పేర్కొన్నారు. భూముల బదలాయింపు, తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం వసతుల పరిశీలన పూర్తిగా జరిగిన నేపథ్యంలో రాబోయే విద్యా సంవత్సరం 2026-27 తరగతుల నిర్వహణ ప్రారంభిస్తున్నట్టు ఉత్తర్వులలో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ఒకటి నుండి అయిదవ తరగతి వరకు.. ప్రతీ తరగతికి ఒక సెక్షన్ చొప్పున ప్రవేశాలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా ఇదివరకే స్థానిక అధికారులతో కలసి ఈ ఏడాది ఫిబ్రవరి 17న పలాస రైల్వే కాలనీలోని ఆర్.పి.ఎఫ్ బారక్స్ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలన చేసి అవసరమైన సూచనలు చేశారు. రైల్వే అధికారులతో మాట్లాడి.. వారి నుండి కేంద్రీయ విద్యాలయ కు గదుల బదిలీకి శాఖాపరమైన ప్రక్రియ వేగవంతం చెయ్యాలని స్పష్టం చేశారు. అనంతరం నెమలికొండ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయ ప్రతిపాదిత స్థలాన్ని సైతం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. తాజాగా తరగతుల నిర్వహణకు ఉత్తర్వులు విడుదలైన నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పలాస పరిసర ప్రాంతాల వారితో పాటు.. జిల్లాలోని సాయుధ దళాల సిబ్బందికి, కేంద్ర సంస్థల ఉద్యోగులకు పలాసలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఇప్పటికే శ్రీకాకుళంలో ఒక కేంద్రీయ విద్యాలయం ఉండగా, మరోకటి పలాసలో ఏర్పాటు కాబోతుండటం.. ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులు సైతం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆ రెండు వంతెనల అభివృద్ధి ఘనత వైసీపీదే : శ్యాం



**సోంపేట, మార్చి 13 (వార్త):** బారువా నుంచి మూల పొలం వెళ్లే రోడ్లో కొండ్రేవు గడ్డపై నిర్మితమవుతున్న వంతెనతో పాటు మహేంద్ర తనయ నదిపై నిర్మితమవుతున్న హై లెవెల్ వంతెన సాధించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు వైసిపి నేతలు ఉద్ఘాటించారు. ఈ మేరకు శ్యాం ప్రసాద్ తో పాటు వైసిపి బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్త నరేంద్ర యాదవ్ ఎంపీపీ డాక్టర్ నిమ్మనదాసు బారువ సర్పంచ్ ఎర్ర రజనీకుమారి గొల్లవూరు సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు తదితరులు కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 2023లో జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ ప్రతిపాదనలతో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా కోటి 40 లక్షల రూపాయలు నిధులతో కొండిరేవు గడ్డపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అలాగే అదే సంవత్సరం 14 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో 60 : 40 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టేందుకు మహేంద్ర తనయ పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఈ రెండు పనులు అప్పట్లోనే ప్రారంభమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రాజెక్టులు కనుక జిల్లా ఎంపీ లెటర్ ఆఫ్ కన్సల్ట్ అవసరమని సదురు పత్రాలను ఇప్పించమని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ను తాను స్వయంగా అభ్యర్థించడం జరిగిందని శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సకాలంలో లెటర్ ఆఫ్ కాన్సెంట్ ఇవ్వనందున పనుల్లో ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. ఈలోగా ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పనులు నిలిచిపోయి ప్రస్తుత ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. నాటి వైసిపి ప్రభుత్వంలో మంజూరైన పనులు పరిశీలించేందుకు శుక్రవారం వైసీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో వైసీపీ నేతలు శిలాగానభాస్కరరావు, గుర్రాల శ్రీను మాధవరావు దున్న తిరుపతి దున్న అశోక్ గుర్రాల సత్యం తదితరులతో కలిసి పర్యటించినట్లు తెలిపారు.



## మోసగాడు అరెస్టు

**పలాస, మార్చి 13 (వార్త):** ఇన్స్టాగ్రామ్లో పరిచయం చేసుకొని మాయమాటలతో మోసగిస్తున్న ఒక మోసగాడిని అరెస్టు చేసినట్ల కాశీబుగ్గ సీఐ రామకృష్ణ వెల్లడించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన ముద్దాయి గాజు అనిల్ ని అదుపులోకి తీసుకున్నారు. విశాఖపట్నంలో ద్వారకా బస్టాండ్ వద్ద గల అమోఘ పార్లర్ నందు క్యాషియర్ గా పనిచేస్తున్నట్లు, అతను బెట్టింగ్ కు అలవాటు పడి ఇంస్టాగ్రామ్ లో పలువురుని ఆకర్షించి వారితో చాటింగ్ చేసి, ఫోన్లో మాట్లాడుతూ నమ్మించి మోసగించి వారి వద్ద గల బంగారు నగలను, తదితర వస్తువులను తస్కరించి అమ్ముకొని తద్వారా వచ్చిన డబ్బులతో జల్సా చేస్తున్నాడన్నారు. ఆ క్రమంలో సుమారు ఒక నెల క్రితం నుండి సోంపేట మండలం, జగతికేసుపురమునకు చెందిన శిలగాన అశ్వినితో ఇంస్టాగ్రామ్ లో పరిచయమై, ఫోన్ మాట్లాడి ఆమెను పెళ్లి చేసుకుంటానని మోసగించి ఈ ఏడాది ఫిబ్రవరిలో అతను ఆమెకు బంగారు నగలు చేస్తానని కాశీబుగ్గ టౌన్ లో గల కేవీర్ లాడ్జి వద్దకు రమ్మని నమ్మబలికాడు. అక్కడకు ఆమె వచ్చిన తర్వాత సుమారు మూడు తులాల బంగారు నగలను పట్టుకుని వెళ్లిపోయాడు. తాను మోసపోయానని తెలుసుకొని ఆమె ఈనెల 6న కుటుంబ సభ్యులతో కలిసి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. శుక్రవారం విశాఖపట్టణంలో ముద్దాయిని అరెస్ట్ చేసి సొత్తు రికవరీ చేసి, ముద్దాయిని రిమాండ్ కు తరలించమని సీఐ చెప్పారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస, మార్చి 13 (వార్త):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పలాస నియోజకవర్గంలో మత సామరస్యం వెల్లివిరిసింది. పట్టణ ముస్లిం సోదరులు శుక్రవారం పలస ఎమ్మెల్యే గౌతు శిరీషని ఇఫ్తార్ విందుకు ఆత్మీయంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే శిరీష పట్టణంలోని మసీదుకు చేరుకుని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకి ముస్లిం మత పెద్దలు, సోదరులు ఘన స్వాగతం పలికారు. ముస్లిం సోదరులు తమ కాలనీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.



## తొలి తెలుగు కవయిత్రి మొల్లకు ఘన నివాళులు


**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలు అందించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ పాల్గొని మొల్ల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మొల్ల కవిత్వం ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆమె రచనలు తెలుగు భాషకు అమూల్యమైన సంపదగా నిలిచాయని తెలిపారు. ఆమె రచనలు అనాటి మహిళల్లో చైతన్యం, జాగృతి కలిగించడంలో కీలక పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సాహిత్యంపై ఆసక్తి పెంపొందించుకుని గొప్ప వ్యక్తుల ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ గోపీనాథ్, సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ నర్సింగరావు తదితర పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

***ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతి పత్రం అందించిన రైతు నాయకులు**

**మందస, మార్చి 13(వార్త):** రైతాంగ సమస్యల సాధన కమిటీ పలాస డివిజన్ ఆధ్వర్యంలో పలాస నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌతు శిరీష కు జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మెమొరాండం అందజేశారు. ప్రభుత్వం 80 కేజీలు జీడిపిక్కలు బస్తా 18000 రూపాయలకు కొనుగోలు చేయాలని, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా కొనుగోలు చేయాలన్నారు. జీడిమామిడిబోర్డులను ఏర్పాటు చేయాలని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు జిల్లాలో ఉన్న శాసనసభ్యుల అందరితో రైతాంగ కమిటీతో ఓ సమావేశం ఏర్పాటుచేసి ముఖాముఖి చర్చించి సమిష్టంగా కృషిచేసి జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తారని కోరారు. ఎన్నికల సందర్భంగా పలాస వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చం నాయుడు, స్థానిక శాసన సభ్యురాలు గౌతు శిరీష ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. శ్రీకాకుళం జిల్లా వలసలు నివారిస్తారని ఈ ప్రాంత ప్రజల తరుపున కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో పలాస డివిజన్ రైతాంగ సమస్యల సాధన కమిటీ అధ్యక్షుడు మామిడి మాధవరావు, కార్యదర్శి గొర్ల చలపతి, మహేంద్ర సంఘం అధ్యక్షుడు బెస్త కామేష్, దాసరి శ్రీరాములు, తామాడ త్రిలోచన్ రావు, మద్దిల ధర్మారావు, బొడ్డు సింహాద్రి, తామడ రాజేశ్వరరావు, డొక్కర వీరాస్వామి, కీలు తగుటయ్య, తామాడ గంగయ్య, బత్తిని వాసుదేవ్, కుత్తుం హేమలయ్య, బొడ్డు పాపారావు, దున్న బాలకృష్ణ తదితర రైతులు పాల్గొన్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546